रजिस्ट्री सं डी २२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య డి. 221

Price Rs. 5.00 Paise.
మూల్యము రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ
भाग XVI अनुभाग I
Part XVI Section I
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారముద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं ३ | नई दिल्ली | बुधवार | १४ अगष्ट, १९९१ | २३ स्रवन, १९१३ शका | खंड ६ |
| No. 3 | New Delhi | Wednesday | 14th August 1991 | 23 Sravan 1913 saka | Vol. 6 |
| సంఖ్య 3 | న్యూఢిల్లీ | బుధవారము | 14 ఆగష్టు 1991 | 23 శ్రావణ, 1913 శక | సంపుటము 6 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 17th April, 1990/27 Chaitra 1912 Saka

The Translations in Telugu of the following, namely :-

(1) The Telegraph Wires (unlawful possession) Act, 1950 (Act 74 of 1950), (2) The Indian Easements Act, 1882 (Act 5 of 1882), (3) The Consumer Protection Act, 1986 (Act 68 of 1986) and (4) The Limitation Act, 1963 (Act 36

of 1963) are hereby published under the authority of the president and shall be deemed to be the authoritative T
thereof in Telugu under clause (a) of section 2 of the Authoritative Texts (Central laws) Act, 1973 (Act 50 of 1

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 17 ఏప్రియల్, 1990/27 చైత్ర 1912 శక :

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) ది టెలిగ్రాఫ్ వైర్స్ (అన్ లాఫుల్ పొజెషన్) యాక్టు, 1950 (1950 లోని 74వ చట్టము), (2) ది ఇండి
ఈజ్‌మెంట్స్ యాక్టు, 1882 (1882 లోని 5వ చట్టము), (3) ది కన్స్యూమర్. ప్రొటెక్షన్ యాక్టు 1986 (1986
68వ చట్టము) మరియు (4) ది లిమిటేషన్ యాక్టు, 1963 (1963 లోని 36వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదమ
రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రా
పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదము లోని ఖండము
క్రింద ప్రాధికృత తెలుగు పాఠము లైనట్లు భావించవలెను.

B

# తంతి తీగెల (శాసనవిరుద్ధ స్వాధీన) చట్టము, 1950.

(1950లోని 74వ చట్టము)

(28 డిసెంబరు, 1950)

**తంతి తీగెలను స్వాధీనమునందు కలిగియుండుటను క్రమబద్ధము చేయుటకు మరియు వాటిని శాసనవిరుద్ధముగా స్వాధీనమునందు కలిగియున్న అపరాధమునకై శిక్షవిధించుటకు నిబంధనలు చేయుటకైన చట్టము**

పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును తంతి తీగెల (శాసనవిరుద్ధ స్వాధీన) చట్టము, 1950 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది ఏదేని రాజ్యములో కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా అట్టి రాజ్యము కొరకు నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును; వేరువేరు రాజ్యములకొరకు వేరువేరు తేదీలను నియతము చేయవచ్చును.

2. ఈ చట్టములో- నిర్వచనములు.

(ఏ) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(బీ) "తంతి తీగె" అనగా ఈ క్రింద తెలిపిన మిల్లీమీటర్ల వ్యాసముగల ఏదేని రాగితీగె అని అర్థము:-

(i) 2·43కు తక్కువ కాకుండను మరియు 2·53కు మించకుండను లేక

(ii) 2·77కు తక్కువ కాకుండను మరియు 2·87కు మించకుండను లేక

(iii) 3·42కు తక్కువ కాకుండను మరియు 3·52కు మించకుండను

3. తంతి తీగెలను తన స్వాధీనమునందు కలిగియున్న ప్రతి వ్యక్తియూ, ఈ చట్టము ప్రారంభమైనప్పటి నుండి ఆరు మాసముల లోపల, తన స్వాధీనములో నున్నట్టి తంతి తీగెల పరిమాణమును తెలియజేయుచూ విహితపరచబడునట్టి ప్రరూపములో మరియు అట్టి ప్రాధికారికి వ్రాతమూలకముగా ప్రఖ్యానమును చేయవలెను. తంతి తీగెలను స్వాధీనమునందు కలిగియుండుటను ప్రఖ్యానించు కర్తవ్యము.

4. పది పౌనులకు మించి బరువుగల తంతి తీగెలను తన స్వాధీనమునందు కలిగియున్నట్టి ప్రతి వ్యక్తియూ, ఈ చట్టము ప్రారంభమైనప్పటి నుండి ఒక సంవత్సరము లోపల, పది పౌనులకు మించివున్న మొత్తము పరిమాణమును లోహపు ముద్దలుగా మార్పించవలెను: తంతి తీగెలను మార్పించు లేక విక్రయించు కర్తవ్యము.

అయితే, ఎవరేని అట్టి వ్యక్తి తన స్వాధీనములోనున్న మొత్తము తంతి తీగెలను లేక వాటిలో ఏదేని భాగమును విహితపరచబడునట్టి ధరకు మరియు అట్టి ప్రాధికారికి విక్రయించవచ్చును.

4-ఏ. ఏ వ్యక్తియు, తంతి తీగెల (శాసనవిరుద్ధ స్వాధీన) సవరణ చట్టము, 1953 ప్రారంభమైన తరువాత, విహితపరచబడునట్టి ప్రాధికారి అనుమతితో తప్ప, ఎంత పరిమాణముగలదైనను తంతి తీగెలను విక్రయించరాదు లేక కొనుగోలు చేయరాదు. తంతి తీగెల విక్రయమును లేక కొనుగోలును నిషేధించుట. 1953 లోని 53వది.

తంతి తీగెలను శాసనవిరుద్ధముగా స్వాధీనమునందు కలిగియున్నందుకు శాస్తి.

5. ఎంత పరిమాణముగలవైనను తంతి తీగెలను తన స్వాధీనములో కలిగి యున్నట్లు కనుగొనబడిన లేక రుజువు చేయబడిన వారెవరైనను, ఆ తంతి తీగెలు అతని స్వాధీనములోనికి శాసన సమ్మతముగా వచ్చినవని అతడు రుజువు చేసిననే తప్ప–

(ఏ) మొదటి అపరాధమునకు, ఐదు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో గాని, జుర్మానాతో గాని, లేక ఈ రెండింటితో గాని శిక్షింపబడుదురు; మరియు న్యాయస్థానము యొక్క తీర్పులో వ్రాసియుంచవలసిన ప్రత్యేకమైన మరియు చాలినన్ని కారణములు లేనపుడు అట్టి కారావాసపు కాలావధి, ఒక సంవత్సరమునకు తక్కువ కాకుండ ఉండరాదు మరియు అట్టి జుర్మానా ఒక వెయ్యి రూపాయలకు తక్కువ కాకుండ ఉండరాదు;

(బీ) రెండవ లేక ఆ తరువాతి అపరాధమునకు ఐదు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతోను జుర్మానాతోను కూడ శిక్షింపబడుదురు మరియు న్యాయస్థానము యొక్క తీర్పులో వ్రాసియుంచవలసిన ప్రత్యేకమైన మరియు చాలినన్ని కారణములు లేనపుడు, అట్టి కారావాసము రెండు సంవత్సరములకు తక్కువ కాకుండ ఉండరాదు మరియు అట్టి జుర్మానా రెండు వేల రూపాయలకు తక్కువ కాకుండ ఉండరాదు:

అయితే, ఒక వ్యక్తి తంతి తీగెలకు సంబంధించి అవి ఎంత పరిమాణము గలవైనను 3వ పరిచ్ఛేదము క్రింద ప్రఖ్యానము చేసినయెడల, అట్లు ప్రఖ్యానించబడిన పరిమాణము విషయములో అది తన స్వాధీనములోనికి శాసనసమ్మతముగా వచ్చినదని రుజువుచేయు భారము అట్టి వ్యక్తిపై ఉండదు.

3వ పరిచ్ఛేదము, 4వ పరిచ్ఛేదము, లేక 4–ఏ పరిచ్ఛేదము యొక్క నిబంధనల ఉల్లంఘనకు శాస్తి.

6. 3వ పరిచ్ఛేదము ద్వారా కోరబడినట్లు ప్రఖ్యానము చేయునట్టి (లేక 4వ పరిచ్ఛేదము, లేక 4–ఏ పరిచ్ఛేదము యొక్క నిబంధనలను ఉల్లంఘించునట్టి) ఏ వ్యక్తియైనను ఆరు మాసముల దాక ఉండగల కాలావధికి కారావాసముతోగాని, జుర్మానాతోగాని లేక ఈ రెండింటితోగాని శిక్షింపబడును.

సోదాచేయుటకు మరియు అభిగ్రహించుటకు అధికారములు.

6–ఏ. (1) సబ్–ఇన్స్పెక్టరు కంటె తక్కువకాని హోదాగల పోలీసు అధికారి, ఏదేని తంతి తీగె విషయములో ఈ చట్టము నందలి ఏదేని నిబంధన ఉల్లంఘించబడినదని లేక ఉల్లంఘించబడు చున్నదని లేక ఉల్లంఘించబడనున్నదని సహేతుకమైన అను మానము ఉన్నచో–

(i) అట్టి తంతి తీగెను;

(ii) అట్టి తంతి తీగెను రవాణా చేయుటకు ఉపయోగించబడిన ఏదేని వాహనమును లేక జంతువును

అభిగ్రహించవచ్చును లేక ఏదేని స్థలములో సోదాచేసి అభిగ్రహించవచ్చును.

1974 లోని 2వది.

(2) సోదాలకు మరియు అభిగ్రహణలకు సంబంధించి క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో గల నిబంధనలు వీలైనంతమేరకు, ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన సోదాలకును, అభిగ్రహణలకును వర్తించును.

తంతి తీగెలు, వాహనములు మొదలగు వాటి అధిహరణ.

6–బీ. ఏ వ్యక్తియైనను ఈ చట్టమునందలి ఏదేని నిబంధనల ఉల్లంఘనకు దోషస్థాపితుడైనయెడల, వేటికి సంబంధించి అట్టి ఉల్లంఘన జరిగినదో ఆ తంతి తీగెలు మరియు అట్టి తంతి తీగెల రవాణాకు ఉపయోగించబడిన వాహనము లేక జంతువు, – ఆ వాహనము లేక జంతువు యొక్క సొంతదారుకుగాని అతని ఏజెంటు ఎవరేని ఉన్నచో అతనికిగాని, మరియు ఆ వాహనము లేక జంతువు యొక్క బాధ్యత వహించియున్న వ్యక్తికిగాని తెలియకుండ, లేక అతని మౌనానుకూలత లేకుండ అది అట్లు

ఉపయోగింపబడినదనియు, వారిలో ప్రతిఒక్కరు అది అట్లు ఉపయోగింపబడకుండ యుక్తమైన ముందు జాగ్రత్తలన్నియు తీసికొనినారనియు అట్టి సొంతదారు రుజువు చేసిననే తప్ప – న్యాయస్థానముచే అధిహరింపబడుటకు లోనగును;

అయితే, ఏదేని అట్టి వాహనముగాని జంతువుగాని కిరాయికి సరుకులను లేక ప్రయాణీకులను రవాణాచేయుట కొరకు ఉపయోగింపబడెడిదైనయెడల, అట్టి వాహనమును, లేక జంతువును అధిహరించుటకు బదులుగా, దానిని అభిగ్రహించిన తేదీన ఆ వాహనమునకు లేక జంతువుకు గల మార్కెటు ధరకుగాని, దేనికి సంబంధించి ఉల్లంఘన జరిగినదో ఆ తంతి తీగెల విలువకుగాని – వీటిలో ఏది తక్కువయగునో అంతకు మించకుండ జుర్మానా చెల్లించుటకు అట్టి వాహనము, లేక జంతువు యొక్క సొంతదారుకు స్వేచ్ఛ నొసగవలెను:

అంతేకాక అట్లు అభిగ్రహించబడిన మరియు అధిహరించబడిన ఏవేని తంతి తీగెలను, కేంద్ర ప్రభుత్వముచే నిర్దిష్టపరచబడునట్టి ప్రాధికారికి న్యాయస్థానము అప్పగించవలెను.

7. (1) భారత శిక్షాస్మృతి (1860లో 45వ చట్టము) యొక్క 21వ పరిచ్ఛేదపు భావములో పబ్లికు సేవకుడైనట్టి వ్యక్తి, అట్టి అపరాధము అగునట్టి సంగతులను తెలుపుచు వ్రాతమూలకముగా ఇచ్చిన రిపోర్టుపైన తప్ప, ఏ న్యాయస్థానముగాని ఈ చట్టము క్రింద శిక్షింపదగు ఏ అపరాధమును సంజ్ఞానముచేయరాదు. అపరాధముల సంజ్ఞానము.

(2) ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు న్యాయస్థానము, లేక మొదటి తరగతి మేజిస్ట్రేటు న్యాయస్థానము కంటె తక్కువ కాని ఏ న్యాయస్థానముగాని ఈ చట్టము క్రింద శిక్షింపదగు ఏ అపరాధమునైనను విచారణ చేయరాదు.

8. (1) ఈ చట్ట ప్రయోజనములను నెరవేర్చుటకు కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకముగను, పైన తెల్పబడిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము లేకుండను అట్టి నియమములలో ఈ క్రింది విషయములన్నింటి కొరకైనను, వాటిలో వేటికొరకైనను నిబంధనలు చేయవచ్చును; అవేవనగా:–

(ఏ) 3వ పరిచ్ఛేదము క్రింద ప్రఖ్యానమును ఏ ప్రరూపములో మరియు ఏ ప్రాధికారులకు చేయవలెను,

(బీ) 4వ పరిచ్ఛేదము క్రింద తంతి తీగెలను ఏ ప్రాధికారులకు మరియు ఏ ధరలకు విక్రయించవలెను.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి నియమమును అది చేయబడిన పిమ్మట వీలైనంత త్వరితముగా పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షములో, అది అధివేశనములో నున్నపుడు మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు ఉంచవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములో గాని, రెండు లేక అంతకెక్కువ అనుక్రమ అధివేశనములలో గాని చేరియుండవచ్చును; మరియు పైన చెప్పబడిన అధివేశనమునకు లేక అనుక్రమ అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము ఉభయ సదనములు ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు అంగీకరించినచో లేక ఉభయ సదనములు ఆ నియమము చేయరాదని అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము అట్లు మార్పుచేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారముగ ఎట్టి ప్రభావమును కలిగియుండదు. అయినప్పటికిని, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమము క్రింద చేయబడిన దేనియొక్క శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.